బడి ఈడు పిల్లలు బడిలో వుండేలా చూడాలి: కలెక్టర్

రీసర్వేపై మరో సారి మండల స్థాయిలో శిక్షణ పూర్తిచేయండి: జేసి.

విశాలాంధ్ర - తిరుపతి : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన వినతులపై పరిష్కారం చూపాలని, అలసత్వం వహిస్తే సహించేది లేదని, పరిష్కరించిన వినతులు రీ ఓపెన్ కారాదని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్లో జిల్లా అధికారులతో సమావేశమై ప్రభుత్వ శాఖలకు అందిన వినతులు పరిష్కారంపై సమీక్ష నిర్వహిస్తూ పురోగతి చూపని మండల అధికారులను పంచాయతీ , సచివాలయ సిబ్బందిని వర్చువల్ విధానంలో సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్, జేసి డి కె బాలాజీ పలు సూచనలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమం జగనన్నకు చెబుదాం ప్రాధాన్యత ఇవ్వాలని మనం ఇచ్చే సమాధానం వల్ల , సరిగా పరిష్కరించని కారణంగా వినతులు రీ ఓపెన్ అవుతున్నాయని సంతృప్తి కరంగా లేని మండలాలుగా ఆర్‌సిపురం, రేణిగుంట, వైవిపాలెం, చిన్న గొట్టిగల్లు వున్నాయని కచ్చితమైన సమాధానం అర్జీదారుకు అందించి ఫోటో ఆప్ లోడ్ చేయాలని అపుడే అర్జీదారు తిరిగి పిర్యాదు చేయరని అన్నారు .బడి ఈడు పిల్లలు బడిలో వుండేలా చూడాలని ప్రధానంగా 5, 7, 10 తరగతుల విద్యార్థులు తప్పని సరిపై తరగతులకు వెళ్లేలా చూడాలని ఈ తరగతుల వారు ఒక్కరుకూడా బడి మానరాదు, తప్పనిసరి ఏస్కూల్‌లో చేరారోచూడాలి , దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్వయంగా సమీక్ష నిర్వహిస్తు న్నారని అన్నారు. నాడు - నేడు పనుల పురోగతి వుండాలని అన్నారు. ఎం ఈ ఓ లు డిజిటల్ అసిస్టెం ట్స్ తో సమన్వయంతో డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలి అన్నారు. ఏ ఎన్ ఎం ల ఫీడ్ బ్యాక్ రిపోర్ట్ అందరూ పంపాలి అన్నారు. ఎన్‌సిడి,సిడి సర్వే వేగవంతం చేయాలని సూచించారు. హైపర్ టెన్సన్, డయాబెటిస్ పేషంట్ల వైద్య సేవలు పూర్తి చేయాలని అన్నారు. ఏరియా ఆసుపత్రిలో, పి హెచ్ సి లలో సాధారణ ప్రసవాలు ఆశించినంత ఫలితాలు రాలని అన్నారు.నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు , వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్స్ సంబంధించి రోజువారి స్టేజ్ పురోగతి వుండాలి, సెప్టెంబర్ 15 పూర్తి స్థాయిలో భవనాలు అప్పగించాలని ఆదేశాలు వున్నాయని ఆ మేరకు పూర్తి కావాలని అన్నారు. గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అందిన వినతులకు సంబంధించి మంజూరైన పనులను వేగవంతం చేయాలని అన్నారు. అలసత్వం వహిస్తే సహించేది లేదని అన్నారు. ఇచ్చిన లక్ష్యాల మేరకు స్టేజ్ కన్వర్షన్ లు రోజువారి పురోగతి ఉండాలని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో మంజూరు అయిన పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.జేసి మాట్లాడు తూ రీసర్వేపై , మ్యుటేషన్ పై గతవారం జిల్లా స్థాయి శిక్షణ ఇవ్వడం జరిగింది, మండల స్థాయిలో శిక్షణ పూర్తిచేయమన్నాం ఇంకా కొన్ని మండలాలు శిక్షణ ఇవ్వలేదు, రేపటి లోగా పూర్తి కావాలని అన్నారు. పూర్తి స్థాయి అవగాహన లేనికారణంతో ఆలస్యం జరుగుతున్నది అన్నారు. సురక్షలో అందిన మ్యుటేషన్లపై దృష్టిపెట్టాలన్నారు. ఉపాధిహామీ పథకం పనులు నిర్దేశించిన మేరకు జిల్లాలో 80 శాతం మాత్రమే పురోగతి కనిపిస్తోంది, వంద శాతం జరగాలని అన్నారు. తొట్టం బేడు, డక్కిలి, చిన్నగొట్టిగల్లు లలో పనులు తగ్గాయని అన్నారు. ఈ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీనివాసులు, లీగల్ సెల్ శ్రీనివాస్, సిపిఓ డిఎల్‌డిఓ సుశీలదేవి , డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ ,జిల్లా పంచాయతీ అధికారి శంకర నారాయణ, డిఇఓశేఖర్, డిఎంహెచ్ ఓ శ్రీహరి , జిల్లా సురక్ష టాస్క్ ఫోర్స్ అధికారులు పాల్గొనగా వర్చువల్ విధానంలో డివిజన్ స్థాయి మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాబాను దర్శించుకున్న మంచు మోహన్ బాబు

- వైభవోపేతంగా గురుపౌర్ణమి ఉత్సవం

విశాలాంధ్ర - చంద్రగిరి: మోహన్‌బాబు విశ్వవిద్యాలయం ఆవరణ పక్కన సాయినగర్‌లో వెలసిన శిరిడి సాయిబాబా ఆలయంలో విశ్వవిద్యాలయ అధినేత మంచు మోహన్ బాబు ఆధ్వర్యంలో సోమవారం వైభవంగా గురు పూర్ణిమ ఉత్సవం నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండే బాబాకు మేళ తాళాలు మంగళ వాయి ద్యాలు ధూప దీప నైవేద్యాలు అభిషేకాలు పూజలు అందించారు. ఈ సందర్భంగా మోహన్ బాబు మాట్లాడుతూ వ్యాస మహర్షి పుట్టినరోజు బాబాకు అత్యంతమైన ప్రియమైన రోజును గురు పౌర్ణమి గా నిర్వహించుకుంటున్నామన్నారు. షిరిడి నుండి బాబా ఇక్కడకు వచ్చినట్లు ఉందని ఎంబియు విశ్వవిద్యాలయం పక్కన సాయినగర్‌లో బాబా ఆలయం నిర్మించడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ ఆలయం 10 నెలల క్రితం భగవంతుని కృపతో ఇక్కడ నిర్మించినట్లు తెలిపారు. శిరిడీకి వెళ్లలేనటువంటి భక్తులు ఇక్కడ బాబాను దర్శించుకుని బాబా ఆశీస్సులు పొందుతున్నారని అన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా సుధీర ప్రాంతాల ప్రజలు, భక్తులు ఇక్కడి బాబాను దర్శించుకుని మొక్కులు మొక్కుకుంటూ వారి కోర్కెలైన పిల్లల పుట్టడం, పెళ్లిళ్లు కావటం,ఉద్యోగాలు రావటం తదితర కోరగా ఆ కోర్కెలు తీరినట్లు స్వయంగా వారే నాకు తెలపటం సంతోషంగా ఉందన్నారు. తిరుపతి జిల్లా ప్రజలు ఎంతో పుణ్యం చేసుకున్నారని చుట్టుపక్కల పుణ్యక్షేత్రాలు వెలిసి ఉండటం మన అందరి అదృష్టంగా భావించవచ్చు అన్నారు. బాబా భక్తుడైన మంచు మోహన్ బాబు బాబా పై తనకున్న భక్తిశ్రద్ధలతో ఎంతో వ్యయప్రాయాలకు ఓర్చి ఈ ప్రాంగణంలో బాబా ఆలయం నిర్మించటం తమకెంతో ఆనందంగా వుందని స్థానికులు మోహన్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

స్పందన సమస్యలపై సానుకూలంగ వ్యవహరించండి: కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తమ సమస్యలను పరిష్కరించండని స్పందనకు వస్తున్న ప్రజల పట్ల సానుకూలంగ వ్యవహరించాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత మునిసిపల్ అధికారులతో అన్నారు. డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమం సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యలయంలో జరిగింది. డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి పోన్ ద్వారా డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పిర్యాధు చేస్తూ కొత్తగా నిర్మించిన శ్రీనివాససేతు ఫ్లైఓవర్ క్రింద బిటి రోడ్లు వేయించాలని, అదేవిధంగా శ్రీనివాససేతు ఫ్లైఓవర్ పైన స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు పెట్టిం చాలని, కపిలతీర్థం ముందర కొత్తగా నిర్మిస్తున్న భవనానికి పబ్లిక్ టెండర్లు పిలిచేలా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు పోన్ ద్వారా పిర్యాధు చేస్తూ ఓల్డ్ వెంకటేశ్వర థీయోటర్ వద్ద నిర్మించే రైల్వే పుట్ ఓవర్ బ్రిడ్జ్ కు నగరపాలక సంస్థ చెల్లించాల్సిన మొత్తాన్ని వెంటనే రైల్వే వారికి చెల్లించి పనులు ప్రారంభమయ్యేటట్లు చూడాలన్నారు. అదేవిధంగా సోమవారం వచ్చిన పిర్యాధుల్లో పళని థీయోటర్ వద్ద 10 రోజుల ముందు వేసిన నీటి పైప్ డ్యామెజ్ అయ్యి నీరు రోడ్డుపైకి వస్తున్నాయని, మారుతీనగర్లో పెద్ద కాలువపై స్లాబ్ వేయించాలని, బజారువీధిలో కాలువ శుభ్రం చేయించాలని, ఎన్జిఓ కాలనీ నుండి కపిలతీర్థం నగర వనంలోకి వెల్లేందుకు రోడ్డు దాటాలంటె వాహనాల వలన ఇబ్బందిగా వుందని ఆ ప్రాంతంలో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయించాలని, కొర్లగుంట రోడ్డు విస్తరణ కొరకు త్రవ్వేసిన గుంటలను పూడ్చాలని, లేపాక్షి హాస్పిటల్ వద్ద కాలువలు నిర్మించాలని, కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజి సమస్యలు గురించి పిర్యాధులు అందగా వాటిని పరిశీలించి, పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాలు జారీ చేసారు. డయల్ యువర్ కమిషనర్ కు 11, స్పందనకు 20 పిర్యాధులు, అర్జీలు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, సెక్రటరీ రాధిక, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, డి.ఎఫ్.ఓ శ్రీనివాసరావు, మేనేజర్ చిట్టిబాబు, డిఈలు విజయకుమార్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, దేవిక, గోమతి, సంజీవ్ కుమార్, మహేష్, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం తదితర అధికారులు పాల్గొన్నారు.

స్విమ్స్‌లో నూతన కార్యాలయం ప్రారంభించిన సదాభార్గవి

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్‌లో (87 బిల్డింగ్ 4వ అంతస్తులో టిటిడి జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (హెల్త్ అండ్ ఎడ్యుకేషన్) ఫుల్ అడిషనల్‌చార్జ్ స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి సదాభార్గవి పూజ కార్యక్రమంను నిర్వహించి సంచాలకులు మరియు ఉపకులపతి నూతనకార్యాలయంను ప్రారంభించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు.ఈ సందర్భంగా సదాభార్గవి మాట్లాడుతూ.టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి మరియు టిటిడి ఈ.ఓ.ఎ.వి. ధర్మారెడ్డి ఆదేశాల మేరకు జూలై 1వ తేది నుండి ఫుల్ అడిషనల్ చార్జ్ స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్విమ్స్‌లో అన్ని రకాల విభాగాలు మరియు వైద్య కళాశాలలు వున్నాయని, స్విమ్స్‌ను భారతదేశంలో ఎయిమ్స్, జిప్మెర్ హాస్పిటల్స్‌ల అత్యున్నత స్థాయికి స్విమ్స్‌ను తీసుకెళతామని, త్వరలోనే అన్ని విభాగాలతో సమీక్ష సమావేశాలు నిర్వహించి ప్రణాళిక బద్ధంగా, మౌళిక సదుపాయాలు, అభివృద్ధి, పేషంట్ సంరక్షణ, పరిశుభ్రత వంటి పలు అంశాలపై ఇక్కడ వున్నటువంటి డాక్టర్లందరితో టీమ్‌గా కలిసి పనిచేస్తామని, మంచి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్‌గా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అడిషనల్ హెల్త్ ఆఫీసర్ డా.సునీల్, డిప్యూటి ఇ.ఓ. గ8 గోవిందరాజు ఐటి మేనేజర్ సందీప్ రెడ్డి, స్విమ్స్ డీన్ డా.అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డా అపర్ణ బిట్ల, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.వనజాక్షమ్మ, మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్, శ్రీబా లాజి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజి స్పెషల్ ఆఫీసర్ డా.జయచంద్రారెడ్డి, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళా శాల ప్రిన్సిపల్ డా.శరణ్ బి సింగ్, సీనియర్ ప్రొఫెసర్ డా.రాజశేఖర్, వివిధ వైద్య విభాగాధిపతులు, టిటిడి ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ విభాగాల ఉన్నాతాధికారులు, మరియు స్విమ్స్ ఉన్నతాధికారులు, టిటిడి ఎంప్లాయిస్ మరియు డైరెక్టర్లు, స్విమ్స్ ఉద్యోగులు, టిటిడి ఉద్యోగులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గం నగరి రూరల్ నింద్ర మండలం, కూనమరాజు పాళెం గ్రామంలో వెలసిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం నందు గురుపౌర్ణమి సందర్భంగా జూలై 3, 2023 సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయము సుప్రభాత సేవతో మొదలైన కార్యక్రమాలు విశేష అభిషేకము, పాలు, పెరుగు, తేనె, పంచామృత సుగంధ ద్రవ్యాలతో తిరుమంజనం అనంతరం వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించి శ్రీ లక్ష్మీ నారాయణ హోమము గావించి, పూర్ణాహుతి అనంతరం విశేష కుంకుమార్చన అనంతరం పంచ హారతులు సమర్పించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.పూర్ణాహుతి కార్యక్రమంలో శ్రీ గీతా మందిర ఆశ్రమం పీఠాధిపతి సద్గురు మళయాళస్వామి శిష్యులు పుండరీక వరదానంద స్వామి పాల్గొన్నారు.మరియు విచ్చేసిన భక్తులకు ఆశీర్వచనము అందజేశారు.ఆలయం ప్రాశస్త్యం గురించి స్వామి వారు వివరిస్తూ ఈ ఆలయం అతి ప్రాముఖ్యత కలిగినదని,ఇక్కడ వెలసిన అమ్మవారు భక్తుల కోర్కెలను విశేషముగా నెరవేర్చునని తెలిపారు.శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న విశేషమైన భక్త జనానికి మధ్యాహ్నం అన్నప్రసాదం వితరణ చేశారు.సాయంత్రం తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథ మరియు అన్నమాచార్య సంకీర్తనలు భక్తజనరంజకంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీ లక్ష్మీ నారాయణ ఊంజలసేవ నిర్వహించి,శ్రీ రమా సహిత శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వ్రతం ఆలయ ప్రధాన అర్చకులు రూపేష్ క్రిష్ణ ఆచార్యులు ఆధ్వర్యంలో జరిగింది.అధిక సంఖ్యలో మహిళాభక్తులు వ్రతంలో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులయ్యారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త,ఆలయ కమిటీ సభ్యులు,మరియు అర్చకులు భక్తులకు సేవలు అందించారు.

ఎస్వీ చక్కెర పరిశ్రమను విక్రయిస్తే ఉద్యమం

- టీడీపీ నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గాజులమండ్యం సమీపంలో గల శ్రీవేంక టేశ్వర సహకార చక్కెర పరిశ్రమను విక్రయిస్తే ఉద్యమం చేపడతామని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హెచ్చరించారు. విశాలాంధ్ర ప్రధాన సంచికలో సోమవారం 'అమ్మకానికి ఎస్వీ చక్కెర పరిశ్రమ' శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన రేణిగుంటలో చెరకు రైతులతో కలసి మీడియాతో మాట్లాడారు. శ్రీవేంకటేశ్వర సహకార చక్కెర పరిశ్రమను తమ పార్టీ నేతలకు కట్టబెట్టడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. గాజులమండ్యంలోని చక్కెర పరిశ్రమ సుమారు 175 ఎక రాల విస్తీర్ణంలో ఉందన్నారు. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఈ భూమి విలువ సుమారు రూ.1,500 కోట్లు పలుకుతోందన్నారు. ఇంత విలువైన భూమిని అతి తక్కువ ధరకే వైసీపీ నేతలకు అప్పగించేందుకు జగన్ సర్కారు రంగం సిద్ధం చేసిందన్నారు. ఈ పరిశ్రమను విక్రయిస్తే తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, సత్యవేడు, నగరి నియోజకవర్గాలకు చెందిన సుమారు 45వేల మంది చెరకు రైతులు నష్టపోతారన్నారు. ఈ పరిశ్రమలో సుమారు 11,500మంది రైతులు షేర్ హోల్డర్లుగా ఉన్నారన్నారు. వీరితో చర్చించకుండానే జగన్ ప్రభుత్వం ఈ పరిశ్రమను ప్రైవేటు పరం చేయడానికి పావులు కదుపుతో ందన్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్ కే రోజా, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకరరెడ్డి ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. వీరందరికీ తెలిసే జగన్ ఈ పరిశ్రమను అమ్మకానికి పెడుతున్నాం న్నారు. జగన్ తన పాదయాత్ర సందర్భంగా గాజులమండ్యం వద్ద ఉన్న శ్రీవేంకటేశ్వర సహకార చక్కెర పరిశ్రమను పున: ప్రారంభించి పూర్వ వైభవం తెస్తామని చెరకు రైతులకు హామీ ఇచ్చారన్నారు. ఈ పరిశ్రమ చెరకు రైతులకు జీవనాడి, గుండు వంటిదని చెప్పారన్నారు. అయితే జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు దాటినా ఇంతవరకు ఎస్వీ చక్కెర పరిశ్రమను గురించి పట్టించుకోలేదన్నారు. ఇపుడు ఏకంగా చక్కెర కర్మాగారాన్ని అమ్మకానికి పెడుతున్నారన్నారు. ఇలా రైతులను దగా చేయడం చాలా దారుణమన్నారు. ఎస్వీ చక్కెర పరిశ్రమపై ఆధారపడిన రైతులను చంపేసే నిర్ణయాలు జగన్ తీసు కుంటున్నారని ఆయన ఆరోపించారు. నాడు ఓట్ల కోసం రైతులకు కమ్మని మాటలు చెప్పి ఇపుడు అమ్మ కానికి పెట్టడం ఏమిటని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. పరిశ్రమ భూముల్లో ఉన్న చెట్లను అతి తక్కువ ధరకే అమ్మేశారన్నారు. ఇందులో ఉన్న యంత్రాలను సైతం అమ్మాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ పరిశ్రమ విక్రయిస్తే ప్రత్యక్షంగా సుమారు 4,500 కుటుంబాలు... పరోక్షంగా మరో 6,500 కుటుంబాల రైతులు వీధిన పడతాయన్నారు. వీరితో పాటు ఉద్యోగులు కూడా నష్ట పోతారన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి ఈ పరిశ్రమను విక్రయానికి పెట్టకుండా రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని పున: ప్రారంభించాలని బొజ్జల సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకోవాలని ఆయన సూచించారు. ఒకవేళ ఈ పరిశ్రమను విక్రయించడానికి యత్నిస్తే రైతుల పక్షాన టీడీపీ నిలబడి పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో చిన్నారెడ్డి, తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సార్ ... మా వేతన బకాయిలను ఇచ్చి ఆదుకోండి

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలోని రాష్ట్ర ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రావిళ్లే మాధవ నాయుడు సోమవారం సాయంత్రం విలేకర్ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సహకార రంగంలో పనిచేసే కార్మికులు ఉద్యోగ వేతనాలు చెల్లించి ఆదుకోవాలని గతంలో సహకార రంగంలో చక్కెర ఫ్యాక్టరీ మూత పడడంతో అందులో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగి వర్గాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తి చేశారు కార్మికులు ఉద్యోగులు తమకు న్యాయబద్ధంగా వారికి రావలసిన బకాయ కోసం ఏళ్ల తరబడిగా ఎదురుచూస్తున్నారు కొంతమంది అయితే ఇప్పటికే మృతి చెందారని ఆయన గుర్తు చేశారు ఈ రాష్ట్ర ప్రభుత్వం వారు పై కనికరించకపోవడం వలన అన్యాయ మన్నారు ఆయన పాదయాత్రలో సమయంలో ఎన్నికల ప్రచారములో చక్కెర ఫ్యాక్టరీ కార్మికులు ఉద్యోగులను కచ్చితంగా ఆదుకుంటానని హామీ ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పను మడమ తిప్పనుఅని ఈ రోజుల్లో చేతులెత్తేసి పరిస్థితి వచ్చాయి ఆయన ఇచ్చిన హామీని నిలబెట్టుకునే అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టంగా తెలియజేస్తున్నారు చిత్తూరు అనకాపల్లి కొవ్వూరు జంపని గాజుల మండ్యం తదితర సహకార ఫ్యాక్టరీ నందు పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగులు సుమారు రూ 95 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వారికి చెల్లించాల్సిన ఉంది వారు కార్మికుల అష్ట కష్టాన్ని గుర్తించి వారికి న్యాయం చేయాలని కార్మికులు పట్ల డిమాండ్ చేస్తున్నాను

స్మశానం సమస్యను పరిష్కరించిన రెవిన్యూ అధికారులు

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలంలోని మన్నూరు అరుంధతి వాడకు స్మశానం సమస్యను సోమవారం రెవిన్యూ అధికారులు పరిష్క రించారు.శనివారం మన్నూరు సచివా లయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి వచ్చిన సందర్భంగా అరుంధతి వాడ ప్రజలు మాకు స్మశానంలోకి పోవడానికి చెరువు కాలువ అడ్డుగా ఉందని మృతదేహాన్ని స్మశానానికి తీసుకొని పోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకొని రాగా వారం రోజుల్లో సమస్య పరిష్కరించాలని బాలాయపల్లి తహసీల్దార్ ని ఆయన ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాలు మేరకు సోమవారం రెవిన్యూ అధికారులు స్మశానం స్థలాన్ని పరిశీలించి సర్వే నెంబర్ 100లో ఖాళీ గా ఉన్నా మేత పోరంబోకు స్థలంలో 5 సెంట్లు స్మశానానికి కేటాయించారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించిన కలెక్టర్ కు మన్నూరు అరుంధతి వాడ ప్రజలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ బట్టేపాటి మురళి మోహన్‌రెడ్డి, ఆర్ఐపూర్ణచంద్, మండలసర్వేయర్‌శరత్, విఆర్వో గోపిరెడ్డి ఆదిశేషయ్య యాదవ్, వాలీంటర్ జడపల్లి రుషేంద్ర ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండవ ఎంఈవోగా భాస్కర్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం రెండవ విద్యాశాఖ అధికారిగా డి. భాస్కర్ సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన మండలంలోని గొట్టిపూడి, చియ్యవరం, కొణతనేరి పాఠశాలలో పనిచేశారు. అదేవిధంగా పెద్ద కన్నలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 11 సంవత్సరాలు పాటు గణిత ఉపాధ్యాయు లుగా పని చేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో ఆయన కడప జిల్లా నుంచి మళ్లీ ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా భాస్కర్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

సిఐ ఆనందరావు స్వగ్రామంలో విషాద ఛాయలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం కల్ రోడ్డుపల్లికి చెంది, అనంతపురం జిల్లా తాడిపత్రిలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఆవులు ఆనందరావు ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన స్వగ్రామం చంద్రగిరి మండలం కల్ రోడ్ పల్లి గ్రామంలో సోమవారం విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామంలో ఎవరికి ఏ సమస్యా వచ్చినా దగ్గరుండి వారి సమస్య పరిష్కరించే వారిని ఆపల్లె ప్రజలు ఆనందరావు మరణ వార్త విని కన్నీటి పర్యంతరమయ్యారు. ఈ హఠాత్పరిణామానికి ఆనందరావు కుటుంబ సభ్యులు కుదేలయ్యారు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న మా తండ్రి చనిపోతే ఇంక మాకు దిక్కెవరంటూ రోదిస్తున్నారు. మా తండ్రి ఆత్మహత్య చేసుకొనే పిరికి వాడు కాదని రోదిస్తున్న వారి రోదనలు గ్రామస్తులను మనస్సు కలిచివేసింది. మా తండ్రి పని ఒత్తిడి తట్టుకోలేక పోతున్నానని తరచూ మా కుటుంబ సభ్యులు తో చెప్పి ఆవేదన వ్యక్తంచేసే వారిని ఈ కారణంగనే ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. ఆనం దరావు కళ్యాణి ధాం పోలీస్ శిక్షణా కేంద్రం లోను, టిటిడి లో ఎంవిఎస్ఓగా పనిచేసారు. తండ్రి తిరువెంగలం టిటిడిలో విజిలెన్స్ శాఖలో పనిచేసిన పదవీ విరమణ పొందారు. తమ్ముడు అశోక్ రైల్వేలో లోకో పైలట్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆనందరావుకు భార్య ఇద్దరు కుమార్తెలు సంతా నం. సిఐ ఆనందరావు మృతదేహం శోక తృప్తి హృదయాలతో స్వగ్రామం కల్ రోడ్ పల్లి చేరుకుంది. మంగళవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

కనకదుర్గమ్మకు శ్రీకాళహస్తీశ్వరుని సారె

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారికి శాకాంబరీ ఉత్సవాలు సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము తరుపున శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈఓ కేవీ సాగర్ విజయవాడ కనక దుర్గమ్మకు సారే సమర్పించారు. ముందుగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ రాం బాబు, దేవస్థానం ఈఓ డి.భ్రమరాంబ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడినుంచి మేళ తాళాలతో ఊరేగింపుగా కనకదుర్గమ్మకు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈఓ కేవీ సాగర్ దేవస్థానం పాలక మండలి సభ్యులు ప్రత్యేక ఆహ్వాన సభ్యులు, దేవస్థానం అధికారులతో కలిసి సారే సమర్పించారు. అనంతరం శ్రీ కనకదుర్గమ్మ ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. శేషవస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని,తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తోపాటు దేవస్థానం ఈవో కేవీ సాగర్ బాబు, డిప్యూటీ ఇఓ జె.వెంకటసుబ్బయ్య, పాలక మండలి మండలి సభ్యులు రమాప్రభ, కొండూరు సునీత, కేసరి సుబ్బారెడ్డి, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు జూలకంటి సుబ్బారావు, సూపరింటెండెంట్ నాగభూషణం, దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు ఆర్.వి. కృష్ణమూర్తి, రామ్నాథ్ గురుకుల్, వేద పండితులు సంగమయ్య శాస్త్రి, హేమంత్ శర్మ, పరిచారకులు నారాయణ శర్మ రాకేష్ శర్మ, యశ్వంతు, పట్టణ ప్రముఖులు కొండూరు నంద, భాస్కర్ ముదిరాజ్, ఎస్.వి.ఎస్ రాజు, దేవస్థాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాం

- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి అభివృద్దే ధ్యేయంగా అందరి సహకారంతో పనిచేస్తున్నామని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్లో చేపట్టిన అభివృద్ధి పనులను డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, ఆ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె. బాబు, కార్పొరేటర్ ఆంజినే యులుతో కలిసి భూమన అభినయ్ రెడ్డి 12 డివిజన్ కెనడి నగర్లో నిర్మించిన సిసి రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరంలో అభివృద్ధికి తమ నగరపాలక సంస్థ కౌన్సిల్ పూర్తి స్థాయిలో పని చేస్తున్నదన్నారు. మాస్టర్‌ప్లాన్ రోడ్లతో తిరుపతి ప్రజలకు సౌకర్యవం తంగ రహదారులు అందుబాటులోకి వచ్చాయని, నగరంలో ట్రాఫిక్ తీవ్రతను తగ్గించేందుకు నిర్మించిన ఫ్రీ లెఫ్టుల వలన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అభినయ్ తెలిపారు. తిరుపతి నగరం లో అన్ని డివిజన్లలో అభివృద్ధికి రానున్న కాలంలో మరిన్ని పనులు చేపడుతామన్నారు. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, 12వ డివిజన్ కార్పొరేటర్ ఎస్.కె.బాబు మాట్లాడుతూ 40 లక్షలతో తమ డివిజన్లో సిసి రోడ్లు, అంకాలమ్మ గుడి నుండి ఓల్డ్ వెంకటేశ్వర థీయోటర్ వరకు తారు రోడ్డు నిర్మించేందుకు సహాయ సహకారాలు అందిం చిన డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎస్.కె.బాబు తెలిపారు. అనంతరం అంకాలమ్మ గుడి ఆటో స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డిఈ సంజీవ్ కుమార్, మాజీ జెడ్.పి.టి.సి వెంకటమునిరెడ్డి, హరినాథ్, మురళీ, రమేష్ రెడ్డి, కుమార స్వామి, జ్ఞానకుమార్, శేఖర్, రఫి హింధూస్థాని తదితరులు పాల్గొన్నారు.

అమూల్ భూమి పూజకు స్వస్తిపలకాలి

----- బిజెపి చేతిలో ముఖ్యమంత్రి కీలుబొమ్మ -----

విశాలాంధ్ర - తిరుపతి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంగళ వారం చిత్తూరు డెయిరీ స్థానంలో అమూల్ డెయిరీ ని స్థాపించేందుకు భూమి పూజ చేస్తున్నారని, దీనికి ముఖ్య మంత్రి వెంటనే స్వస్తి పలకాలని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు డిమాండ్ చేశారు. యశోదా నగర్‌లోని సిపిఎంజిల్లా కార్యాలయంలో సోమవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడారు. అమూల్ డెయిరీ రాష్ట్రంలో పాడి రైతులను కబ్జా చేయడమే కాకుండా వారి ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా విధానాలు ఉన్నాయని విమర్శించారు. అమూల్ డెయిరీ ని ప్రమోట్ చేస్తే వచ్చే ఆదాయం అహ్మదాబాద్ కు పోతుంది మినహా రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదన్నారు. రాష్ట్రానికి చిల్లి గవ్వ కూడా ఖర్చుపెట్టే పరిస్థితి లేదన్నారు. సహకార రంగంలో నడుస్తున్న విశాఖ డెయిరీ, విజయవాడలోని విజయ డెయిరీ రైతులకు మేలు చేసేందుకు లీటర్ పై 12 రూపాయలు అదనంగా ఇస్తున్నాయని గుర్తు చేశారు. అలాంటి సహకార డెయిరీలను అమూల్ కు కట్ట పెట్టేందుకు ముఖ్యమంత్రి కుట్రలు పన్నారని విమర్శించారు. విజయవాడ డెయిరీ ని అమూల్ కి అప్పగించేందుకు రంగం సిద్ధమవుతుందన్నారు. విజయవాడ విజయ డెయిరీ కి రైతులు పాలు పోయనీయకుండా, అమూల్ కి పోయాలని క్యాంపులు వేసి మరీ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ శాఖ ఆర్జెడీలు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా పాడి పరిశ్రమకు పెట్టింది పేరని అన్నారు. పాల ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్న చిత్తూరు రైతాంగానికి వ్యతిరేకంగా అమూల్ డెయిరీ ని తీసుకురావడం వెనుక ముఖ్యమంత్రి ఉద్దేశం ఏంటో జిల్లా పాడి రైతులకు సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రికి నిజాయితీ ఉంటే పాల రైతులను దగా చేయబోతున్న అమూల్ డైరీ భూమి పూజకి రాకుండా స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్ర బిజెపి ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలోనూ, వ్యవసాయ, విద్యుత్ రంగంలోనూ సంస్కరణలు తీసుకొచ్చి ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. నూతన విద్య వ్యవస్థను తీసుకొచ్చి రేషనలైజేషన్ పేరుతో 5500 పాఠశాలలను మూత వేయించారన్నారు. ఈ విద్యా సంవత్సరం పిల్లల నమోదు బాగా తగ్గిందన్నారు. పిల్లలకు బూట్లు, బట్టలు, బ్యాగులు, అంబలి, చిక్కీలు మధ్యాహ్నం భోజనం పెట్టి.... పిల్లల చదువుల విషయంలో గొంతులు కోశారన్నారు. రైతులకు ఇచ్చే వడ్డీ రద్దు చేశారని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా చేశారని ఆరోపిం చారు. కేంద్రంలోని బిజెపి పాలనలో దేశంలో ముస్లింలకు, క్రైస్తవులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కాషాయ మూకల దాడిని భరించలేక హిందూమతంలో చేరినప్పటికీ అక్కడ కూడా రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. బిజెపి పాలనలో రాజ్యాంగ వ్యవస్థకే ముప్పు వాటిల్లిందని అన్నారు. కామన్ సివిల్ కోర్టు ఉమ్మడి పౌరస్మృతి పేరుతో దేశంలో విభజన తెచ్చేందుకు పథకం ప్రకారం బీజేపీ పావులు కదుపుతోందని విమర్శించారు. లా కమీషన్ తిరస్కరించినప్పటికీ తిరిగి పట్టు పట్టి పార్లమెంటులో బిల్లు పెట్టడానికి బిజెపి ప్రయత్నించడం దారుణమని విమర్శించారు. మీడియా సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

నేడు చిత్తూరుకు సీఎం రాక భారీగా ఏర్పాట్లు

విశాలాంధ్ర -చిత్తూరు: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంగళవారం జిల్లా కేంద్రమైన చిత్తూరుకు రానున్నారు. ఇందుకోసం అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుచోటు చేసుకోకుండా పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి ఉదయం 10 గంటలకు చిత్తూరు చేరుకొని నగరంలో రోడ్ షో నిర్వహించనున్నారు అనంతరం సహకార విజయ డేయిరి ప్రాంగణంలో అమూల్ డేయిరి ఏర్పాటుకు భూమి పూజ చేస్తారు. మూతబడిన విజయ డేయిరిని 99 సంవత్సరాల పాటు అగ్రిమెంట్ కింద ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అమలు సంస్థకు అప్పజెప్పింది. ఇందులో భాగంగా అమూల్ సంస్థ ఏర్పాటు చేయనున్న డేయిరికి ముఖ్యమంత్రి భూమి పూజ చేయనున్నారు. తదుపరి పోలీస్ మైదానంలో జరిగే బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం గుడిపాల మండలం చీనాపల్లి వద్ద సిఎంసి వైద్య కళాశాలకు శంకుస్థాపనలో సీఎం పాల్గొంటారు. అనంతరం విజయవాడకు చేరుకుంటారు. చిత్తూరుకు ముఖ్యమంత్రి వస్తున్నా నేపథ్యంలో ఏర్పాట్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. సీఎం రాకతో చిత్తూరు నగరంలో వాహనాల రాకపోకల ను దారి మళ్లించారు పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

ప్రభుత్వ పథకాలు నేరుగా అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానిదే

విశాలాంధ్ర – బైరెడ్డిపల్లి: ప్రభుత్వ పథకాల ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్న గురుత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందనిబై రెడ్డిపల్లి ఎంపీపీ ఎం. రెడ్డప్ప అన్నారు. మండల సర్వసభ్య సమావేశం సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ శాఖలకు సంబంధించి చర్చ జరిగింది. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ తమ మూమెంట్ రిజిస్టర్లు నమోదు చేయాలని ఎంపీపీ సూచించారు. అదేవిధంగా మండలంలోని జగనన్న కాలనీలలో సమస్యలు వెంటనే పరిష్కరించాలని రెవిన్యూ, హౌసింగ్ అధికారులు అధికారులను హెచ్చరించారు. అదేవిధంగా మండలంలోని రైతుల విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు సూచించారు. రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా టమేటా నారులు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి గీత కుమారి తెలిపారు. అదేవిధంగా బైరెడ్డిపల్లి తీర్థము ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్రను విజయవంతం చేద్దాం

టిడిపి ఇన్‌చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని ఈడిగపల్లి ప్రాంతంలో ఉన్న బిమినేని రెస్టారెంట్ ఆవరణంలో నియోజవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సోమవారం రోజున సమావేశం కావడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథయాత్ర పుంగనూరు నియోజకవర్గానికి రావడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు శ్రేణులు నియోజకవర్గ పరిధిలో నుండి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని సూచించారు. టిడిపి అధికారంలో ఉంటేనే రాష్ట్ర భవిష్యత్తు ప్రజల భవిష్యత్తు బాగుంటుందని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీకాంత్ బాలాజీ రాయల్ సివి రెడ్డి సయ్యద్ సుహేల్ భాష రామయ్య సద్దాం అంజిరెడ్డి గిరి మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శుభ్రమైన తాగునీరు సరఫరాకు చర్యలు చేపట్టిన పీఎస్

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని టికేయం పురం పంచాయితీ తిరుమలరాజపురం లో ఎట్టికేలకు శుభ్రమయిన తాగునీరు అందించేందుకు పంచాయితీ అధికారులు చర్యలు చేపట్టారు.ట్యాంక్ ద్వారా కుళాయిల కు వచ్చే తాగునీరు లో పురుగులు వస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసిన క్రమంలో "ఇలాగైతే రోగాలు రావా" అన్న శీర్షిక న విశాలాంధ్ర దినపత్రిక లో ఈ నెల 3 వతేదీ న వార్త ప్రచురితమయినది పాఠకులకు విదితమే.ఈ క్రమంలో సోమవారం ఈఓ అండ్ పిఆర్డీ పురుషోత్తం ఆదేశాల మేరకు పంచాయితీ కార్యదర్శి నాగరాజు చర్యలు చేపట్టారు. ట్యాంక్ ను శుభ్రపరిచి,లీకేజీ లు మరమ్మతులు చేయించారు.కలుషితం లేని తాగునీరు అందించారు.ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఆయన వివరించారని గ్రామస్తులు చెప్పారు.

సచివాలయ పరిధిలో జోరుగా జగనన్న సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర – పుంగనూరు: పట్టణంలోని 12వ సచివాలయ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ హాలీం భాష అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం రోజున నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలు పాల్గొని తమ తమ సమస్యలను సమావేశం దృష్టికి తేవడం జరిగింది వాటిని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ హాలీం భాష మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండి గడపగడపకు ప్రభుత్వం ద్వారా అనేక సమస్యలను పరిష్కరించడం జరిగింది. అదే రీతిలో మిగిలిన సమస్యలను పరిష్కరించడం కోసం ప్రజలు కావలసిన 11 సేవలను అందించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు అందులో భాగంగా పట్టణ పరిధిలో ఒకరోజు ఒక సచివాలయ పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

వృద్ధులకు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరం

విశాలాంధ్ర – కార్వేటినగరం : వృద్ధులకు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరమని పుత్తూరు కేకేసీ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ యు.ఝాన్సీరాణి అన్నారు. సోమవారం కార్వేట "నగరంలో రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగా, ధ్యానం వల్ల కలిగే ఉపయోగాలను వృద్ధులకు వివరించారు. వద్ధాప్యంలో వ్యక్తిగత పరిశుభ్రత ఉంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ క్రమంలో భాగంగా వృద్ధులకు టవకు (కండువాలు)పండ్లు, స్వీట్లను పంచిపెట్టారు. అలాగే మధ్యాహ్నం అన్నదానం చేపట్టారు. ఈ క్యాక్రమంలో రాస్ కోఆర్డినేటర్ ప్రకాష్, కేకేసీ నర్సింగ్ విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభం

విశాలాంధ్ర-గంగవరం:మండలం జీడిమాకులపల్లి సచివాలయాన్ని ఎమ్మెల్యే వెంకీటేగౌడ సోమవారం ప్రారంభించారు. జీడిమాకులపల్లి, కొంగోళ్లపల్లి గ్రామాలలో " గడవ గడపకు మన ప్రభుత్వం " కార్యక్రమం నిర్వహించారు. అనంత్తరం ప్రతి గడపను సందర్శించడం జరిగింది. గ్రామాల్లోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకే అందిస్తున్న ఘనత వైసీపీ ప్రభుత్వానిదే

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : ప్రభుత్వ పథకాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని నేరుగా డిబిటి ద్వారా అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని బైరెడ్డిపల్లి ఎంపీపీ రెడ్డప్ప అన్నారు. బైరెడ్డిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగింది.

అమూల్ డెయిరి పాడి రైతులకు వరం:నారాయణస్వామి

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరులో అమూల్ డెయిరి ప్రారంభించడం వాడి రైతులకు వరంని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి పేర్కొన్నారు. సోమవారం పోలీసు పెరేడ్ గ్రౌండింగ్ నందు మంగళవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటనలో బాగంగా పాల్గొనే బహిరంగ సభ ఏర్పాట్ల పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశమని తెలిపారు.రైతుల సంక్షేమం కోసం రైతు భరోషా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,రైతులు వ్యవసాయం ద్వారా నే కాకుండా పాడి పరిశ్రమ ద్వారా ఆదాయం పొందవచ్చునని. ప్రజా సంకల్ప యాత్రలో పాలకు లీటర్‌కు అదనంగా నాలుగు రూపాయలు ఇవ్వడం జరుగుతుందని చెప్పిన మాట కోసం ముఖ్యమంత్రి మంగళ వారం చిత్తూరు పట్టణం అమూల్ పాల డైరీని పారంభించడం జరుగుతుందని,ఇప్పటికే జిల్లా లో అమూల్ డైరీకి పాలు పోయడంతో లీటర్ పాలకు అదనంగా రూ.15 అధిక ధర వస్తుందని దీనివల్ల మహిళలకు ఎంతో ఉపయోగం ఉందన్నారు. సీఎంసీలో వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం అమలు అయ్యేలా ముఖ్యమంత్రి గారితో మాట్లాడం జరుగుతుందని తెలిపారు.

14 సంవత్సరాల లోపు పిల్లను పనిలో పెట్టుకోవడం నేరం

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కరుణకుమార్

విశాలాంధ్ర -చిత్తూరు : 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్ట రీత్యా నేరంని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న న్యాయ సదన్ భవనం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో జడ్జి మాట్లాడుతూ 14 సంవత్సరం లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. ఆర్టికల్ 21 జీవించే హక్కు అందరికి ఉందని, అదేవిధంగా 14 సంవత్సరంలోపు పిల్లలకు నిర్బంధ విద్యను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. 14 సంవత్సరంలో లోపు పిల్లలు అందరు బడిలో ఉండాలి కానీ పనిలో కాదన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల కుటుంబ సభ్యులు తమ పిల్లలను పనిలో పెట్టడం జరుగుతుందని, అలాంటి వారిని గుర్తించి పిల్లలను పనిలో కాదు బడికి పంపించాలని వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కార్మిక శాఖ, స్త్రీ శిశు సంక్షేమ, పోలీస్ దిశ శాఖల కు సంబంధించిన అధికారుల తో కలసి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ గత నెల జూన్ 1వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు జిల్లాలో బాలల హక్కులు పై సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ పరిశ్రమల్లోను హోటల్ లోను,మార్కెట్లు నందు పనిచేస్తున్న 14 సంవత్సరాల లోపు 25 మంది పిల్లలను గుర్తించి వారిని పనుల నుండి విముక్తి చేయడం జరిగిందని తెలిపారు. పిల్లలు బడికి వెళుతున్నారా లేదా అని పరిశీలించవలసిన బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు సక్రమంగా బడికి వెళుతున్నారు లేదని పరిశీలించుకోవాలన్నారు.

అమూల్ సంస్థకు ఏపీలో బ్రాండ్ అంబాసిడర్‌గా జగన్ రెడ్డి:అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర – పలమనేరు : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్ కు చెందిన పాల ఉత్పత్తుల సంస్థ అమూల్ కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏపీలో బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నారు. వేల కోట్ల ఆస్తులను స్థానికంగా ఉండే డైరీలకు కాదని ఉత్తరాది సంస్థకు కట్టబెడుతున్నారు. రాష్ట్రంలో ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన విజయ డైరీ పునరుద్ధరణ పేరుతో సుమారు రూ.6.50 కోట్లు ప్రజాధనాన్ని కేవలం కారు చౌకగా ఏడాదికి రూ కోటి లీజుకు 99 ఏళ్లపాటు అమూల్ కు అప్పగించారు. నిన్న మొన్నటి వరకు హెరిటేజ్ సంఘం డైరీలపై విషం జల్లిన వైసిపి నాయకులు అమూల్ విషయంలో మాత్రం ఎక్కడాలేని ప్రేమను చూపిస్తున్నారు. ఇప్పటికే చిత్తూరులో శివశక్తి డైరీ పేరుతో స్థానిక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాడి రైతులను దోపిడీ చేస్తుంటే అమూల్ పేరుతో సీఎం జగన్ పెద్ద కుట్రకు తెర తీశారు. పురుగు రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటకలో అమూల్ మోసాలను గ్రహించి దూరం పెడితే కమిషన్ల కోసం తన మీద ఉన్న కేసుల మాఫీ కోసం ఆంధ్ర పాడి రైతుల భవిష్యత్తును గుజరాత్కార్పొరేట్ కాళ్ల కింద పెట్టారు. రాష్ట్రంలోని డైరీలు వాటి లాభాల నుంచి బోనస్తోపాటు పశువులకు వైద్య సేవలు తక్కువ ధరకు దాన మేలు జాతి పశువుల వీర్యాన్ని పాడి రైతులకు తక్కువ ధరకువిక్రయిస్తున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పాడి పరిశ్రమకు ఊతాన్ని ఇస్తున్నాయి. ఈ ప్రభుత్వ పెద్దలు చిత్తూరు కలెక్టరేట్ సమీపంలో ఉన్న సుమారు 33 ఎకరాల విజయ డైరీ భూమిని ఈ ప్రక్రియలో భాగంగా కాజేశారు. జపాన్ జర్మనీల నుంచి వచ్చిన సుమారు రూ 30 కోట్లు విలువైన డైరీ సామాగ్రిని కూడా అమూల్ పరం చేసింది. జగన్ రెడ్డి ప్రభుత్వం ఎప్పటినుంచో పాడి రైతులకు అండగా నిలుస్తున్న ఇతర డైరీలను నిర్వీర్యం చేసే దిశగా జగన్ రెడ్డి ఈ గుజరాత్ కంపెనీకి దోచిపెడుతున్నారు.

మణికంఠేశ్వర స్వామి దేవాలయానికి

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ – ఐరాల : స్వయంభు వరసిద్ది వినాయక స్వామి దేవస్థానం అనుబంధమైన శ్రీ మరదలిక మణికంఠేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం ఆషాడ పౌర్ణమి సందర్భంగా మరగజాంబికా దేవి మరియు దుర్గాదేవి అమ్మవార్లకు అత్యంత వైభవంగా శాకంబరీ దేవి అలంకరణలో నిర్వహించడం జరిగింది. స్వామివారి ఆలయం నందు వివిధ రకాల కూరగాయలు పండ్లు, కరివేపాకు, మొక్కజొన్నతో అత్యంత వైభవంగా అలంకరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారు అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలో పాల్గొన్న పూతల పట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, ఆలయ చైర్మన్ ఏ .మోహన్ రెడ్డి ఈవో వెంకటేశు, స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డితోపాటు ఈ కార్యక్రమంలో ఏఈఓ రవీంద్రబాబు, పర్యవేక్షకులు రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాబు, సురేష్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక తరలింపును అరికట్టాలి

విశాలాంధ్ర – నగరి : దళితుల కేటాయించిన స్మశానాలను వదలని ఇసుక మాఫియా అరికట్టండి అని సీపీఐ పార్టీ డిమాండ్ చేసింది. కనీసం స్పందించని నగరిలో ఉన్న రెవెన్యూ ,పోలీస్ యంత్రాంగంఇసుక తీసేసి కుశ స్థలి నదిని ఎడారిగా మార్చిన వైనం భవిష్యత్తు లో నగరి ప్రజలకు నీటి కొరత ఏర్పడుతుంది అని ఆవేదన నగరి అర్ డి ఓ కార్యాలయం దగ్గర ధర్నా చేపట్టారు. సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పట్టణ కార్యదర్శి వేలన్ భాష డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా నగరి కుశస్థలి నది నందు ఇసుక దోపిడీ తీవ్రంగా జరుగుతున్నది సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక సందర్భాల్లో నగరి రెవెన్యూ ఆర్డీవో కార్యాలయం స్థానిక పోలీస్ యంత్రాంగానికి డీఎస్పీ కి అనేక సందర్భాల్లో ధర్నాలు చేసి వినతి పత్రాలు ఇచ్చిన కనీసం అధికారులు చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ఉదయం 5 గంటల నుంచి ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నాంటే అంటే అధికారుల అండతోనే జరుగుతుంది , అర్ డి ఓ ఇప్పటికైనా స్పందించి ఇసుక అక్రమాలను అరికట్టాలని ,వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ ఏఐటియుసి పట్టణ కార్యదర్శి భాషా, సిపిఐ పార్టీ నాయకులు శేఖర్ గోవిందస్వామి ఏఐటియుసి నాయకులు యేసు పాదం ,కృష్ణయ్య రాజేంద్ర మురళి రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర – కార్వేటి నగరం: చిత్తూరులో నేడు జరగనున్న సీఎం సమావేశాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ మండల పార్టీ కన్వీనర్ శేఖర్ పిలుపు నిచ్చారు. వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో కన్వీనర్ శేఖర్ రాజు మాట్లాడుతూ చిత్తూరులో మంగళవారం విజయా డైరీ ఆవరణంలో అమూల్ డైరీ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రానున్నారని ఆ సమావేశాన్ని ప్రజా ప్రతినిధులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు, అంగన్వాడీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మాజీ మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, చందురాజు, మండల సచివాలయ కన్వీనర్ పురంధర్ సర్పంచ్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పాము కాటుకు గురై మహిళ మృతి

విశాలాంధ్ర – పాలసముద్రం : అర్ధరాత్రి పాముకాటుకు గురై మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది . మండలంలోని వెంగళరాజుకుప్పం పంచాయతీ కనికాపురం దళితవాడ గ్రామానికి చెందిన రామ్మూర్తి భార్య కుముద(25,) ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాముగాటు గురై గురైంది. వెంటనే భర్తకు ఏదో విషపురుగు కొరికినట్టు సమాచారం తెలపగా వెంటనే భర్త ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యంలోనే మహిళా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారన్నారు. మృతురాలికి ఇద్దరు సంతానం .కుమారుడు తొమ్మిది సంవత్సరాలు నాలుగో 5వ తరగతి, కుమార్తె నాలుగవ తరగతి చదువుతుంది. తల్లి మృతి చెందడంతో చిన్నారులు కన్నీరు మున్నీరయ్యారు.

వినాయక స్వామి దేవస్థానానికి విరాళం

విశాలాంధ్ర – ఐరాల : స్వయం వర్సిద్ది వినాయక స్వామి దేవస్థానం నందు ట్రస్ట్ కి 2,01,266 రూపాయలు మరియు శాశ్వత నిత్య అన్నదాన విరాళం 1,00,662 రూపాయలు విరాళం ఒంగోలు వాస్తవ్యులు వి .రాజేష్ బాబు కుటుంబ సభ్యులు డిడి రూపంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు దగ్గర అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేకం దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర – రామకుప్పం : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని విజలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి అల్తాఫ్ హుస్సేన్ సూచించారు సోమవారం కుష్టు వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నివాస పరిసరాల్లో శుభ్రత పాటించాలని శరీరంపై మచ్చలు, స్పర్శ లేకపోవడం తదితర ఇబ్బందులతో ఉన్నవారు వెంటనే ప్రాథమిక ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించు కోవాలన్నారు కార్యక్రమంలో వైద్యాధికారిణి సాదియా, హెల్త్ అసిస్టెంట్ బాలు, ఆరోగ్య విద్యా అధికారి ప్రవీణ్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర – కార్వేటినగరం: బాలాజీ కాలనీలో వెలసిన శ్రీషిరిడీ నాయినాథుని ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని వేకువ జామున సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని సాయి పవిత్ర వ్రతాన్ని చేపట్టారు. అర్చకులు రవిస్వామి ఆలయంలో ప్రత్యేక హోమం ఏర్పాటు చేసి స్వామివారికి కాగడ హారుతులు పట్టారు. దీంతో వ్రతంలో పాల్గొన్న దంపతులకు అర్చకులు సాయిబాబా పటంతో పాటు, అన్నప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బాలాజీ, కమిటీ సభ్యులు చిరంజీవిరెడ్డి, పయణిరెడ్డి భక్తులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ధృవీకరణ పత్రాలను ఉచితంగా పొందండి:ఎంపీపి

విశాలాంధ్ర – వి. కోట: ప్రజలకు శాశ్వత ఉపయోగార్థం కావాల్సిన 11 రకాల ధృవీకరణ పత్రాలు సచివాలయాల్లో ఉచితంగా అందజేస్తారని మండల ప్రజలు జగనన్న సురక్ష పథకం ద్వారా కలిగే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కె. యువరాజ్ కోరారు. మండలంలో ఇప్పటికే బైరుపల్లి పంచాయతీ లో వివిధ రకాల ధృవీకరణ పత్రాల కోసం 149 మంది దరఖాసులు చేసుకోగా 133 మందికి ధృవీకరణ పత్రాలు అందజేశామన్నారు. అలాగే వి. కోట మేజర్ పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్ నుండి 143 మంది దరఖాస్తులు చేసుకోగా 121 మందికి ధృవీకరణ పత్రాలు అందజేశామన్నారు.

షిరిడి సాయిబాబాకు పట్టు వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర– వాడేపల్లి: మండలంలోని బజారు వీధిలో గల శ్రీ శిరిడి సాయిబాబా ఆలయానికి ప్రత్యేకత ఉంది ఆలయం నిర్మించినప్పటి నుంచి మాజీ బోయకొండ చైర్మన్ ఎస్ కె రమణారెడ్డి గురుపౌర్ణమి రోజున పట్టు వస్త్రాలు సమర్పించి వెయ్యి మందికి పైగా ఉచిత భోజనాలు ప్రసాదాలు అందజేయటం ఆనవాయితీగా వస్తున్నది. తన సొంత నిధులతో ఆలయాన్ని కూడా నిర్మించినారు. మండల లోని చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు షిరిడి నాధుని కి పూలు పండ్లు సమర్పించుకున్నారు. ప్రత్యేకంగా 500 లీటర్లకు పైగా పాలు అభిషేకాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మనోహర్ కుమార్ రెడ్డి వాసుదేవ రెడ్డి మోహన్ రెడ్డి గంగిరెడ్డి పలువురు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుని నియమించాలని నిరసన

విశాలాంధ్ర – రామకుప్పం :మండల పరిధి లోని బళ్ళ గ్రామ పంచాయతీ లోని ఉర్దూ మీడియం పాఠశాల లో ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ స్కూల్ కమిటీ చైర్మన్ షేక్ అహ్మద్ వినూత్నం గా నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ సుమారు రెండు సంవత్సరాల నుండి ఉర్దూ మీడియం పాఠశాల కు ఉపాధ్యాయులు లేక విద్యార్థుల భవిష్యత్తు బాగుపడాలనే ఉద్దేశంతో విద్యా వాలంటరీని ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు గా విద్యా వాలంటరీ ని ఏర్పాటు చేసి పిల్లలకు పాఠాలు చెప్పించడం జరిగిందని అయితే రెండు రోజుల నుండి విద్యా వాలంటరీ సైతం రాకపోవడంతో పాఠశాల మూత పడిందని ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని విద్యార్థుల తో పాటు పాఠశాల బయట నిరసన వ్యక్తం చేశారు ఇప్పకైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఉపాధ్యాయ నియమించేందుకు కృషి చేయాలని కోరారు.

అపోలో ఫార్మసీని ప్రారంభించిన ఏఎంసి చైర్మన్

విశాలాంధ్ర – వలమనేరు : స్థానిక పట్టణంలోని గుండు బావి వద్ద సోమవారం ఉదయం3వ జోన్ అపోలో ఫార్మసీని ఏఎంసీ చైర్మన్ "హేమంత్ కుమార్ రెడ్డి ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. నేటి సమాజం కోసం దినదిన అభివృద్ధి చెందుతున్న అపోలో ఫార్మసీలు ఎక్కడ అవసరం ఉందో ప్రజల సౌకర్యార్థం కోసం ఆ సంస్థ నిర్వహకులు ఏర్పాటు చేస్తున్నారు. సరసమైన ధరలకే మందులు మందులువిక్రయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ అపోలోఫార్మసీ ఇంచార్జ్ సత్య రెడ్డితోపాటుసిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాల్లో పౌర్ణమి పూజలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల శ్రీ శిరిడి సాయిబాబా ఆలయం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సోమ వారం పౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో ఉదయం స్వామివార్లకు అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు అనంతరం అర్చనలు పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారు.

డప్పు కళాకారులకు అన్ని విధాలా సహాయం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- రాష్ట్ర ప్రభుత్వం డప్పు కళాకారులకు అన్ని విధాల సహాయం అందజేస్తున్నదని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, జెడ్పిటిసి మురళీధర్ అన్నారు. కార్యాలయంలో సోమవారం డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను డప్పు కళాకారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి పిఏ మునితుకారం, వైసిపి నాయకులు నాదముని రెడ్డి, గోవిందరెడ్డి, ప్రభాకర్, కోదండ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీసెల్ అధ్యక్షుడు మృతికి మాజీమంత్రి సంతాపం



విశాలాంధ్ర – వి. కోట: మండల తెలుగు దేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వి. నారాయణప్ప ఆకస్మిక మృతి కి మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సంతాపం తెలిపారు. పార్టీలో కీలకపాత్ర పోషించే నారాయణప్ప ప్రస్తుతం నెర్నిపల్లి పంచాయతీ లో 5వ వార్డు సభ్యుడు గా కొనసాగుతున్నాడు.అయితే కొన్ని రోజులుగా అనారోగ్యంతో కుప్పం పిఇఎస్ మెడికల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమ వారం మధ్యాహ్నం కన్నుమూశారు. నారాయణప్ప మృతి పట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సానుభూతి తెలిపారు.

19వ వార్డ్ ప్రజలకు ఉచితంగా తాగునీరు

విశాలాంధ్ర – పలమనేరు : మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డ్ కౌన్సిలర్ క్యాడిఎస్ రాజేష్ సహకారంతో షికారి కాలనీ, నీళ్ల కుంట, ఎంబిఎస్ కాలనీలో నివాసముంటున్న పేద ప్రజల కోసం ప్రతిరోజు నిత్యం ఉచితంగా తాగునీరు అందిస్తున్నారు. అదే విధంగా ఆ వార్డు పరిధిలో ఉన్న ప్రజలకు త్రాగునీటి కై ఇబ్బందులు ఉన్న ఎడల తన దృష్టికి తెలిపితే తన సొంత వాటర్ ట్యాంక్ ద్వారా త్రాగునీరు ఉచితంగా అందిస్తానని తెలిపారు.

వైఎస్సార్ భీమా క్లైమ్ ధ్రువపత్రాలు నిర్దేశిత గడువులోగా సంబంధిత

భీమా సంస్థకు సమర్పించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : వైయస్సార్ భీమా క్లైమ్ కొరకు అవసం మయ్యే ధ్రువపత్రాలను సకాలంలో నిర్దేశిత గడువులోపు సంబంధిత భీమా సంస్థ కు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో వైఎస్సార్ భీమా క్లైమ్‌లపై జిల్లా గ్రామవార్డు సచివాలయం ఇంఛార్జి అధికారి సుశీల దేవి, డిఎల్డిఓ ఆది శేషారెడ్డి, డిసిహెచ్ఎస్ అధికారిణి మణి తదితర సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ మరణించిన వైయస్సార్ భీమా పాలసీదారుకు సంబంధించిన క్లైమ్ ధ్రువ పత్రాలు సకాలంలో నిర్దేశిత గడువులోగా గ్రామ వార్డు సచివాలయం సంక్షేమ సహాయకులు ఆన్లైన్లో అప్లోడ్‌చేయాలని, డిఆర్డిఎ పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రమాద బీమా క్లైమ్ కొరకు సమర్పించే ఎఫ్ఐఆర్, పోస్ట్ మార్టం రిపోర్ట్ తది తర నివేదికలు సకాలంలో నిర్దేశిత గడువులోపు సదరు భీమా సంస్థకు పూర్తిస్థాయిలో అందించేలాఉండాలనితెలిపారు. భీమా సంస్థ చెల్లింపులు సకాలంలో జరగాలని తెలిపారు.



గురువును గౌరవిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : గురు పౌర్ణమి సందర్భంగా ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామి తమ గురువు చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి గురువుపై తనకున్న ఉన్న భక్తి భావాన్ని చాటుకున్నారు. రామచంద్రాపురం మండలంలోని ఏకవీరా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామి సురభి గోసంరక్షణ శాలలో సోమవారం గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం ఎనిమిది గంటలకు వినాయక స్వామికి పాలు పెరుగు వెన్న మెయ్యి తేన వివిధ రకాల సుగంధ ద్రవ్యములతో అభిషేకం నిర్వహించారు, అనంతరం గోపూజ, ధుని పూజ, ప్రతాప్ సామి గురువుల చిత్రపటానికి పూజ, అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా సురభి గోసంరక్షణ శాలకు వచ్చిన భక్తులకు ప్రతాప్ స్వామి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ స్వామి మాట్లాడుతూ జీవితంలో ప్రతి వ్యక్తి అభివృద్ధి చెందాలంటే గురువు ఎంతో ఆవశ్యకమని అటువంటి గురువుని స్మరించుకోవడమే గురు పౌర్ణమి అంటారన్నారు. ఎవరైతే గురు వు అడుగుజాడల్లో నడుస్తారో అటువంటి వ్యక్తి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు.

యువగళంకు తరలిన తెలుగు మహిళలు

విశాలాంధ్ర - గూడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్రలో భాగంగా లోకేష్ కార్యక్రమానికి గూడూరు నియోజకవర్గం నుండి తెలుగు మహిళలు తరలివెళ్లారు. నెల్లూరు అనిల్ గార్డెన్స్ లో మహిళలతో జరగబోయే సమావేశానికి భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా తెలుగు మహిళ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో వైసీపీ మహిళా ఓట్లతో గల్లంతవుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ఆరోపించారు. నారా లోకేష్ బాబు యువగళం ప్రారంభించినప్పటి నుండి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గంలో లోకేష్ బాబు నిర్వహించిన అన్ని గ్రామాల్లో యువగళంకు నాయుకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనస్వాగతం పలికారన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో లోకేష్ బాబు నిర్వహించిన సభలు, సమావేశాల్లో వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారన్నారు. దీనికి స్పందించిన లోకేష్ బాబు టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు మంచి రోజులు వస్తాయన్నారు. నెల్లూరుకు తరలివెళ్లిన మహిళల్లో తిరుపతి పార్లమెంటు జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తాళ్ల సుబ్బమ్మ, శ్రీదేవి, గుండాల భారతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

-తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందని తొట్టంబేడు తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్‌రెడ్డి చెప్పారు. తొట్టంబేడు మండలం పూడి సచివాల యంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... ప్రజల సమస్యలు సచివాలయాల పరిధిలో ఎప్పటికపుడు పరిష్కరించాలన్నారు. ప్రజలకు ఉచితంగా 11 సర్వీసులు (సర్టిఫికెట్స్) ఇవ్వా లనే ఉద్దే శంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారికి అవసరమైన ధృవీకరణ పత్రాలు అందజేయాలన్నారు. జగనన్న సురక్షపై ప్రజలకు అవగా హన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చెరుకు నరసింహనాయుడు, మునిరత్నం, తొట్టంబేడు సోషల్ మీడియా కన్వీనర్ వెంగళరావు, అద్దూరు అశోక్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -ఓజిలి: మండలంలోని మానమాల గ్రామంలో సోమవారం సాయిబాబా గుడిలో స్వామి వారికి నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరినాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదేవిధంగా వినాయకస్వామి , దత్తాత్రేయ స్వామి, శివునికి పాలు ,పన్నీరు పం చామృతంతో హరినాథ్‌రెడ్డి దంపతులు నిర్వహించారు. మానమాల గ్రామ ప్రజలు, భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోంచేసిస్వామి వారి తీర్థప్రసా దాలు అందుకున్నారు. గురుపౌర్ణమి సందర్భంగా మానమాల గ్రామంలో సాయిబాబా గుడి నందు కనుల పండుగగా ఈ కార్యక్రమం జరిగింది.

మెగానా.... మజాకా

ప్రభుత్వ భూమిలో యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా - నిద్రావస్థలో అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : అధికారం వారికి అండగా ఉంది. ప్రభుత్వ ముఖ్యనేత కూడా వారికే మద్దతు. స్థానిక ప్రజాప్రతినిధులూ వారికే వత్తాసు. ప్రభుత్వ ఆస్తులు రక్షించాల్సిన అధికార యంత్రాగం కూడా పగటి నిద్ర నటిస్తున్నారు. ఇక వారికి అడ్డేముంటుంది చెప్పండి. దొరికిన చోటల్లా మట్టి దోచేస్తున్నారు. ఎక్కడో ఒకచోట అనుమతి తీసుకుని... దాని చూపుతూ వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిలో మట్టి తోడేస్తున్నారు. ఇలా ఎవరు చేస్తున్నారో ఇప్పటికే మీకు అర్థమై ఉంటుంది. వారేనండి. 'మెగా' పెద్దలు. రేణిగుంట-నాయుడుపేట మధ్య జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ పనులను మెగా కంపెనీ వారు చేపట్టారు. ఈ రహదారి పనులకు పెద్ద మొత్తంలో మట్టి అవసరమై ఉంది. ఈ మట్టికి కాంట్రాక్టరుకు ప్రభుత్వం డబ్బు చెల్లిస్తుంది. ఇది వేరే అంశం అనుకోండి. మెగా కంపెనీ వారు అయినా... ఇతరులు అయినా... సాధారణ వ్యక్తులైనా ప్రభుత్వ భూమి నుంచి మట్టి తీయాలంటే సంబంధిత శాఖ అధికారుల అనుమతి తప్పనిసరి. ఇది అందరికీ తెలిసిన సత్యం. సాధారణ వ్యక్తులు ఎవరైనా ప్రభుత్వ భూమి నుంచి అనుమతి లేకుండా మట్టి తరలిస్తే అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారు. అయితే మెగా కంపెనీ వారు ఎక్కడ మట్టి తోడేసినా అధికారులు ఎవరూ నోరు మెదపరు. ఎవరైనా ప్రశ్నిస్తే వారు అనుమతి తీసుకున్నారని చెబుతారు. చెరువుల్లో మట్టి తోడేయడానికి అనుమతి ఇస్తే సరే. దానిని ఎవరూ తప్పుబట్టలేరు. వ్యవసాయ భూముల్లో కూడా వారు మట్టి తోడేస్తుంటే అధికారులు ఎందుకు మాట్లాడటం లేదో అర్థం కావడం లేదు. ఇందుకు మీకు చిన్న ఉదాహరణ చెబుతా. చూడండి. శ్రీకాళహస్తి మండలం ఉడమల పాడు రెవిన్యూ పరిధిలో గల అనాధీనం, డీకేటీ, మేత పొరంబోకు ఇతర రకాల ప్రభుత్వ భూమిలో మెగా కంపెనీ వారు సుమారు రెండు మాసాలుగా మట్టి అక్రమంగా తరలిస్తున్నారు. ఇక్కడ రోజుకు సుమారు నాలుగు వందల లారీల మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు అంచనా. ఉడమలపాడు రెవిన్యూ పరిధిలో ఇప్పటికే సుమారు రెండు వందల ఎకరాల విస్తీర్ణంలో మట్టి తోడేశారు. అది కూడా పరిమితికి మించి మట్టి ఇక్కడ తవ్వారు. ఇదంతా ప్రభుత్వ భూమే. రాత్రి, పగలు తేడా లేకుండా ఇక్కడ మట్టి అక్రమ రవాణా జరుగుతోంది. ఈ విషయం అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అందరికీ తెలుసు. అయినా ఎవరూ వారిని ప్రశ్నించడం లేదు. దీని మర్మమేమో శ్రీకాళహస్తీశ్వరస్వామికే ఎరుక. ఈ మట్టి అక్రమ రవాణాపై శ్రీకాళహస్తి తహసీల్దారు ద్వారకనాథరెడ్డిని వివరణ కోరగా... మెగా కంపెనీ వారు అనుమతి తీసుకున్నారని ఒకసారి... చూసి చెబుతామని మరోసారి చెప్పడం విశేషం. ఈ విషయం తహసీల్దారుకే తెలియక పోతే మనం ఎవరిని అడగాలో మీరే చెప్పండి. వీరంతా కలసి జనాన్ని పిచ్చోళ్లను చేస్తున్నారు. అంతేకదామరి. ఎందుకంటే వారి చేతిలో అధికారంఉంది.ఇకనైనాఅధికారులుచర్యలుతీసుకుంటారేమో చూద్దాం.

విద్యార్థులకు రాత పుస్తకాల విస్తరణ

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక నగరపాలక మీకో ఉన్నత పాఠశాల యానాధ కాలనీ తిరుపతి నందు నందనం అకాడమీ వారి సౌజన్యంతో పాఠశాలలోని ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు విద్యార్థులకు దాదాపు 400 నోటు పుస్తకాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి అర్బన్ మండల విద్యా శాఖ అధికారులు కే.బాలాజీ మరియు భాస్కర్ నాయక్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునిరత్నం ఎస్టియు రాష్ట్ర నాయకులు ధనుంజయ నాయుడు, నందనం అకాడమీ సభ్యులు వివేక్ శివాజీ, విష్ణువర్ధన్‌రెడ్డి, నాగమణి, నాగరాజు మరియు పాఠశాల ఉపాధ్యాయులు జగదీష్ ,నవీన్ ,ధనలక్ష్మి ,సుమలత, శోభ ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు: ఎంపీడీఓ

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో ఉన్న ఆర్ఓ ప్లాంట్ మరమ్మతులకు గురై ఇబ్బందులు పడుతున్న ఎవ్వరు పట్టించుకోవడం లేదని జగనన్నకి చెబుదాం లో ఆ గ్రామానికి చెందిన హఫీజుద్దీన్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రవీంద్రబాబు గ్రామానికి వెళ్లి విచారంచి వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడ అయినా తాగునీటి సమస్య ఉందని తమ దృష్టికి వస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఓపిఆర్‌డి మోహన్ రాజు సర్పంచ్ బాబు తదితరులు ఉన్నారు.

ఘనంగా నారాయణరెడ్డి వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : రామచంద్రాపురం మండలంసి రామపురం బియన్ రెడ్డి ఫాంహౌస్ నందు బియన్ రెడ్డి 12వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బియన్‌రెడ్డి ఫాంహౌస్ లోని ఆయన సమాధిని కుమారుడు బి.నవీన్ రెడ్డి కోడలు ప్రియాంక లు వివిధ పుష్పాలతో అలంకరించి చిత్రపటాన్ని ఉంచారు కుటుంబ సభ్యులు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు . నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గాలిభాను ప్రకాష్ , బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి, సైకం జయచంద్రారెడ్డి, అమాస రాజశేఖర్ రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కొట్టే నరసింహారెడ్డి వైసీపీ నాయకులు నారాయణరెడ్డి సమాధి వద్ద చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు వుంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి నారాయణ రెడ్డి వ్యాపార రంగంలో ఉన్నతస్థాయికి చేరుకుని అందరికీ ఆదర్శప్రాయులని కొనియాడారు అనంతరం 2000 మందికి అన్నదానం చేశారు .

ఘనంగా చండీయాగం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఆషాడమాసం గురుపౌర్ణమి సందర్భముగా చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి సమక్షంలో, కార్యనిర్వ హణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో శ్రీ అమ్మవారికి చండీ యాగం నిర్వహించి అనంతరం శ్రీ అమ్మవారికి 108 కలిశములతో అభిషేకం చేయుట జరిగినది. ఉభయకర్తలుగా శ్రీ కొండేపాటి గంగాప్రసాద్ శ్రీమతి కోమలి దంపతులు వ్యవహరించారు. ఈకార్యక్రమములో తానంకి ననాజీ , నెలవల సుబ్రమణ్యం , ధర్మకర్తల మండలి సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, వంకాదినేష్ కుమార్, ఓలేటి బాల సత్యనారాయణ, శ్రీమతి మన్నెముద్దు పద్మజ, నాయుడు కుప్పం నాగమణి, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు ముంగుర అమరావతి, మద్దూరు శారద, ఆకుతోట రమేష్ మరియు కళత్తూరు రామ మోహన్ రెడ్డి, కళత్తూరు జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార లోపాన్ని అధిగమిస్తున్న చిన్నారులు

అంగన్‌వాడీ కేంద్ర సందర్శనలో బిజెపి నాయకులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా, పౌష్టికాహారం అందేలా ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న చర్యలు మూలంగా చిన్నారులు పౌష్టికాహార లోపాలను అధిగమిస్తున్నారని పట్టణ బిజెపి అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం భాస్కర్‌పేట, సజ్జవారితోట పరిధిలోని అంగ న్వాడీ కేంద్రాన్ని పట్టణ బిజెపి అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సోమవారం సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులను పలకరించి వారితో కలిసి ధ్యానం చేశారు. అంగన్వాడీ టీచర్లను కేంద్ర ప్రభుత్వం సహాయంతో అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకుని, అవి సక్రమంగా అందుతున్నాయని సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చిన్నారులులో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించి, ప్రతి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా అంగన్వాడీ కేంద్రాల్లో సమిష్ఠ ఆహార పథకాన్ని అమలు చేస్తున్నారని, నేడు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కన్నా వెంకటేశ్వర్లు, కుండేటి గోపాల్, ఎల్ గోపాల్ అంగన్వాడీ టీచర్లు రోజా రమణి, ప్రమీల, ఆయాలు జ్యోతి పాల్గొన్నారు.

'మహాశక్తి'కి శ్రీకాళహస్తి తెలుగు మహిళలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరం అనిల్ గార్డెన్స్ లో సోమవారం జరిగని 'మహాశక్తి' కార్యక్రమానికి బొజ్జల బృందమ్మ సూచనల మేరకు శ్రీకాళహస్తి తెలుగు మహిళలు హాజరయ్యారు. ఆ సభలో తమ అభిప్రాయాలను వెల్లడించారు. తెలుగుదేశంతోనే మహిళల అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు చక్రాల ఉష, శ్రీలక్ష్మి, ఊహ, జయశ్రీ, మునిరాజమ్మ, చంద్రకళ,సంధ్య,వరలక్ష్మి,సునీమా,సరోజనమ్మతదితరులు పాల్గొన్నారు.

విశ్వం స్కూల్‌కు నేషనల్ ఐకాన్ ఇన్స్టిట్యూట్ అవార్డ్ 2023

అవార్డు ప్రదానం చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎం.ఎల్.సి. చంద్ర శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : జాతీయ స్థాయిలో తిరుపతి విశ్వం విద్యా సంస్థలకు "ఐకాన్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్‌ది ఇయర్ -2023" అవార్డ్‌ను పీ.ఐ.పీ.ఆర్ సంస్థ ప్రకటించింది. ఈ అవార్డు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ, విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డిచంద్రశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా విశ్వం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వ నాథ్ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి అందు కున్నారు. ఈ సందర్భంగా పీఐపీఆర్ గ్రూప్ ప్రతినిదులు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గత 33 సంవత్సరాలుగా తిరుపతి విశ్వం విద్యాసంస్థలు స్కూల్ సిలబస్‌తో పాటు సైనిక్,నవోదయ,మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు ఉత్తమ శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను, మార్కులు మరియు ర్యాంకులను విశ్వం సాధిస్తునందుకు ఈఅవార్డుకు ఎంపిక చేసినట్లు తెలియచే శారు,ముఖ్యంగా 2023 సైనిక్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకుతో పాటు 54 సీట్లు సాధించి,2023 నవోదయ విద్యాలయాల ఫలితాల్లో 42 సీట్లు సాధించి రికార్డు సృష్టించారు అని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాట వేస్తూ విద్యయే ప్రథమ ధ్యేయంగా బోధిస్తూ ఇంతటి ఘన విజయలు సాధిస్తునందకు ఈ అవార్డును ప్రదానం చేసే అభినందించారు.

బాలనాగాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు పట్టణంలోని శ్రీనాగాలమ్మ అమ్మవారిని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దర్శించుకున్నారు.సోమవారం శ్రీ బాల నాగాలమ్మ ఆలయంలో 17వ వార్షికోత్సవ గురు పౌర్ణమి మహోత్సవాలు కన్నులపండుగగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి,గ్రామ సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్ తదితలతో కలిసి శ్రీ బాల నాగాలమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహి ంచారు .ఇందులో భాగంగానే ఎమ్మెల్యే కోనేటి ఆదిమూ లంతో పాటు సిఐ శివకుమార్ రెడ్డి,ఎస్సై శ్రీకాంత రెడ్డి తదితరులకు బాలనాగాలమ్మ భక్త బృందం సాలువా కప్పి పూలమాలతో సత్కరిం చారు.గురు పౌర్ణమి మహోత్సవంలో భాగంగా పలువురు భక్తులు ప్రదర్శించిన వివిధ వేషధారణలు అందర్నీ ఆకట్టుకున్నాయి.పౌర్ణమిని పురస్కరించుకొని బాలనాగాలమ్మ గుడి వద్ద అన్నదాన కార్య క్రమం జరిగింది.వివాహం కాని వారు,సంతానం లేని వారు పసుపు వస్త్రములు ధరించి కంకర ములో కట్టుకున్న భక్తులు అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొంటే కోరికలు నెరవేరుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం అనాదిగా వస్తోంది.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఎంపీ రవి,టెంకాయల కిష్టయ్య, వరదయ్యపాలెం చిన్న తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా దేవాలయంలో ఘనంగా గురుపూర్ణిమ మహోత్సవాలు

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు పట్టణం శ్రీకాళహస్తి మార్గంలోని శ్రీషిరిడి సాయిబాబా దేవాల యంలో గురుపూర్ణిమ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.సోమవారం గురుపూర్ణిమను పరిష్కరించుకొని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగింది. సాయి సత్సంగ సేవా సమితి నిర్వాహకులు సాయి భక్తుడు వేణుగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో గురు పూర్ణిమ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగింది.ఈ నేపథ్యంలో వేలాది మంది సాయి భక్తులు శిరిడి సాయిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురు పూర్ణిమను పురస్కరించుకొని దేవాలయంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ నేపథ్యంలోనే ఆలయ ప్రాంగణంలో పలువురు ప్రదర్శించిన కోలాటం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ఆలయాన్ని సందర్శించిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా సాయి సత్సంగ సేవా సమితి అన్ని ఏర్పాట్లు చేయడంతో భక్తులు సజావుగా సాయిని దర్శించుకున్నారు.

కింగ్స్ స్కూల్లో ఐఎఫ్ పిడి ప్యానెల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు పట్టణంలో నడుస్తున్న కింగ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సోమవారం సందర్శించారు.ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వైఎస్ ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి,సీఐ శివకుమార్ రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు రాబర్ట్,ఎంపీ రవి,చిన్న,టెంకాయ కిష్టయ్య తదితరులతో కలిసి డిజిటల్ తరగతి గదిని పరిశీలించారు.డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేసిన ఐఎఫ్ పిడి ప్యానెల్ ద్వారా పిల్లలకు బోధన ఏ విధంగా జరుగుతుందో కింగ్స్ ఇంగ్లీష్ మీడి యం పాఠశాల అధినేత శ్రీనివాసు వివరించారు.అంతర్జాతీయ స్థాయిలో నడుస్తున్న పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాఠ్యాంశాలపై టెలికాస్ట్ అవుతున్న బోధన ప్రసారాలు పిల్లలు నేర్చుకోవడానికి సులువుగా ఉంటుందన్నారు.ఇదిఅత్యంత సాంకేతిక విజ్ఞానమన్నారు.ఇటువంటి తరగతులను స్మార్ట్ తరగతులను వ్యవహరిస్తారని ఈ సందర్భంగా కింగ్స్ స్కూల్ అధినేత ఎమ్మెల్యేకు వివరించడం జరిగింది.అంతకుమునుపు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం,ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు కింగ్ స్కూల్కి చేరుకోగానే స్కూల్ అధినేత శ్రీనివాస్ శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు గురుపౌర్ణమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు గంగ కాలని నందు గల శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రధానాచార్యులు డాక్టర్ బి. రాజశేఖర్ అధ్యక్షతన తెలుగు విభాగ అధ్యాపకులు ఓ. గీత ఆధ్వర్యంలో జరిగిన గురు పౌర్ణమి వేడుకలను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వ్యాస మహర్షి యొక్క గొప్పతనాన్ని గురుంచి విద్యార్థులకు చక్కగా తెలియజేశారు. అజ్ఞానమనే అంధకరాన్ని తొలగించి వెలుగు అనే కాంతిని ఇచ్చేది గురువులే అని తెలిపారు. ఈ కార్యక్రమములో ఇంఛార్జి ప్రిన్సిపాల్ దీన్ దయాల్, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ మాలతి, తెలుగు అధ్యాపకులు గీత గురు పౌర్ణమి గొప్పదనాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి: ఆర్డీవో

విశాలాంధ్ర - గూడూరు : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే దృవీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని ఆ పత్రాలను ఇంటి వద్దే అందించి పథకాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా రూపొందించిందని ఆర్డీఓ కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా ఆర్డీఓ మాట్లాడుతూ జగనన్న సురక్ష ప్రజలకు అండ అన్నారు. ఆ కార్యక్రమానికి ప్రజలు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని హ కోరారు. వాలంటీర్లు, సచివాల య సిబ్బంది జగనన్న సురక్ష గడప గడప సర్వే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించి కుటుంబాలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయాలని ఆయన తెలిపారు. ముందుగా ప్రతి కుటుంబానికి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అవసరమైన దృవీకరణ పత్రాల వివరాలను సమగ్రంగా సేకరించి నమోదు చేసుకుంటారన్నారు. అనంతరం సురక్ష సర్వే నిర్వహించిన 7వ రోజు నుండి కుటుంబాలకు అవసరమైన దృవీకరణ పత్రాలను గ్రామ సభలు నిర్వహించి ఉచితంగా అందిస్తారన్నారు. తప్పనిసరిగా 11 రకాల అంశాలకు సంబంధించి ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించి వారికి అవసరమైన ధృవీకరణ పత్రాలను ఇప్పించాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై ఉందన్నారు. ఈ ఆవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోడ్డున పడ్డాం... పరిహారం ఇప్పించండి

---- మృతుల కుటుంబ సభ్యుల రోదన ----

విశాలాంధ్ర - గూడూరు : చెట్టంత ఎదిగిన కన్న బిడ్డలు కళ్లెదుటే కానరాని లోకాలకు చేరుకోవడంతో కుటుంబాలతో సహా రోడ్డున పడ్డామని, పరిహారం ఇప్పించండి సారూ అంటూ సోమవారం రెండు కుటుంబాల బాధితులు జనసేన పార్టీ నాయకులు సయ్యద్ నయీం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాల యంలో అర్డీఓను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నయీం మాట్లాడుతూ 2021 వరదల సమయంలో గూడూరు మండలం పోటుపాలెం గ్రామానికి చెందిన పవన్, భగవాన్ అనే ఇద్దరు యువకులు పనులకెళుతూ వంబలేరు వాగులో ప్రమాదవశాత్తు జారి పడిపోయారన్నారు. దీంతో ఇద్దరూ చనిపోయారన్నారు. కుటుంబ పోషకులు చనిపోవడంతో ఆ రెండు కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వం తరపున పరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చినా నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. దీంతో ఈ విషయాన్ని జనసేన పార్టీ తరపున ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడు పవన్ తల్లిదండ్రులు తిరునామల్లి వెంకటేశ్వర్లు, లక్ష్మమ్మ, భగవాన్ తల్లిదండ్రులు తిరునామల్లి గోపాలయ్య, సుబ్బమ్మ, పెంచలమ్మ, వెంకమ్మ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.